# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 9-2-2026 పేజీలు : 10






## కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మోసపోవద్దు

- 6 గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయండి
- 12 మంది కౌన్సిలర్లను గెలిపిస్తే కేసీఆర్‌ను గెలిపించినట్లె
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్

వర్ధన్నపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వర్ధన్నపేట పట్టణం అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే ఆరు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మొదటగా గజమాలతో కేటీఆర్ ను పార్టీ శ్రేణులు సత్కరించారు. అనంతరం మున్సిపాలిటీలో 12 వార్డులలో పోటీ చేస్తున్న కౌన్సిలర్లు కేటీఆర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, వర్ధన్నపేట అంటేనే పోరాటల గడ్డ, ఉద్యమాల అడ్డా.ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నామని పేర్కొన్నారు.హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తులం బంగారం ఇస్తాన్నన్నారు.

మిగతా 3లో...

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

- పోలింగ్,కౌంటింగ్ సందర్భంగా మద్యం,కల్లు దుకాణాలు మూసి వేయాలి
- ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర








# ఆడబిడ్డల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలి

## బాసర నుండి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

- వెయ్యి ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించాం-నియోజకవర్గానికి 92 కోట్ల నిధులు మంజూరు చేసాం
- భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలలో భూపాలపల్లి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీపై ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి జిల్లా అను రద్దు చేస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కానీ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం కానీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆయన స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి 92 కోట్లు నిధులు మంజూరు చేశామని మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న గత పాలకుని తీరు తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లు ఉందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తామని సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారని వారిని మోకాళ్ళ పైన కూర్చోబెట్టాలని సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3,4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు.

మిగతా 3లో...

## గూడూరు పాఠశాలలో 1996-97ని బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రకటించిన విరాళాలు అందజేత



**పాలకుర్తి ఫిబ్రవరి08/ ప్రజా జ్యోతి**
మండలంలోని గూడూరు గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో1996-97 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు 01 డిసెంబర్ 2024 రోజున ప్రకటించిన విరాళాలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మంలో అర్జుల రామ్ రెడ్డి ,గండె రాధిక సౌజన్యంతో పాఠశాలకు లక్ష 20 వేల రూపాయల విరాళంతో పాఠశాల విద్యార్థులకు 25 డెస్క్ బెంచీలను తయారు చేయించి ఆదివారం గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 1996 1997 బ్యాచ్ విద్యార్థులు మాచర్ల పుల్లయ్య, మడత రవీంద్రుడు, బెల్లి సంపత్, సర్దార్ అశోక్, మానుపాటి శ్రీనివాస్, గదరి నర్సింగ్, కూస సోమయ్య, తుమ్మ నాగలక్ష్మి, మాచర్ల సుజాత, పెద్దూరి కళావతి, వంగపల్లి స్వరూప, ఎనగందుల సునీత, టి రమేష్ బి కుమార్, పూజారి మల్లయ్య, పాల్గొన్నారు.

## రెండవ వార్డు, మూడో వార్డులలో ఇంటింటా ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట 3 వ వార్డు మండల కుమారస్వామి,2 వ వార్డు గోలీ అనిత శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు విజయంకోసం ముత్తోజిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాని నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్తోజిపేట గ్రామాన్ని రెండు ముక్కలుగా చేసి ప్రజలను వేరు చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదే..ప్రజలతో సంబంధం లేకుండా ఈ గ్రామాన్ని విలీనం చేశారు.గోదావరి నీళ్లను మాదన్నపేట చెరువులోకి తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని నేను సస్యశ్యామలం చేశాను.దొంతి మాధవ రెడ్డి మాదన్నపేటమినీట్యాంక్‌బండ్‌పనులు,పూర్తిచేయకుండా,కాంట్రాక్టర్ 7 కోట్ల రూపాయలను దోచుకున్నాడు.ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల ఇంచార్జ్ లు,2 వ వార్డు,3 వా వార్డు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరామపురం గ్రామంలో అక్రమ మొరం తరలింపు

### అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు



**రాయపర్తి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా,రాయపర్తి మండలం, శివరామపురం గ్రామ పరిధిలోని 196 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా మొరం తరలింపు, నిర్విరామంగా కొనసాగుతుండటంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు దళారులు ప్రభుత్వ భూమిని తమ స్వంత ఆస్తిలా భావిస్తూ భారీ టిప్పర్ వాహనాలతో మొరం తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతోందని, పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల భవిష్యత్తులో భూసరిహద్దుల వివాదాలు, భూగర్భ జలాల నష్టం, ప్రభుత్వ భూముల ఆక్రమణ పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు లేదా చర్యలు కనిపించలేదని, సమాచారం ఉన్నప్పటికీ అధికారులు మౌనంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిది? అధికారుల మౌనం వెనుక అధికార అంతర్యం ఏమిటని దుర్వినియోగమా లేక దళారులతో కుమ్మక్కా పేదల భూముల విషయంలో కఠినంగా ఉండే వ్యవస్థ ప్రభుత్వ భూమి విషయంలో ఎందుకు మౌనం అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే 196 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ మొరం తరలింపును నిలిపివేసి, బాధ్యులైన దళారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదని, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు సంబంధించిన ప్రజాస్వామ్య బాధ్యత అని వారు స్పష్టం చేస్తూ, ఇప్పుడే అడ్డుకట్ట వేయకపోతే రేపు ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతుందని హెచ్చరిస్తున్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం



**కొడకండ్ల ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి) :**
లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వా రామచందర్, జిల్లా కోశాధికారి బత్తిని వెంకన్న, కొడకండ్ల మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవార్త సమయం జయప్రదం చేయాలని అన్నారు. లేబర్ కోడ్స్ వల్ల అనేక రకాల నష్టాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అందె ఎల్లమ్మ, గుగులోత్ మంజు, అందె లక్ష్మి, అందె లక్ష్మయ్య, దాసరి రాములు, ఇరుగు ప్రవీణ్, ముక్కెర సోమయ్య, అనంతోజు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో వీధి కుక్కల బెడద

- వీధి కుక్కలతో భయాందోళన చెందుతున్న ప్రజలు
- పెరుగుతున్న కుక్కల సమస్య
- కుక్కల నియంత్రణపై మున్సిపల్ శాఖ నిర్లక్ష్యం
- ప్రజల భద్రతకు సవాలుగా మారిన కుక్కలు





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**నగరంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు అకస్మాత్తుగా దాడులు చేయడంతో పలువురు గాయాలపాలవుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల కోసం బయలుదేరే మహిళలు, వృద్ధులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇటీవల వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కుక్కల కాట్లకు సంబంధించిన ఘటనలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. రాత్రి వేళ వీధుల్లో నడవాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని తరుముతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నగరంలోని రంగశాయిపేట, శంభునిపేట, ఉర్సు, కరీమాబాద్, ఖిలా వరంగల్, శివనగర్, కాశీబుగ్గ, కొత్తవాడ, దేశాయిపేట, పిన్నవారి వీధి తదితర ప్రాంతాల్లో ఈ వీధి కుక్కల సమస్య విపరీతంగా ఉంది. పరిశుభ్రత లోపించడం, చెత్తను ఎక్కడికక్కడ పడేయడం వల్ల కుక్కల సంఖ్య పెరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బల్దియా నిర్లక్ష్యమే ఈ సమస్యకు కారణమని ఆరోపిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా మారినప్పటికీ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కుక్కల దాడులు పెరుగుతున్నా, ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సంఖ్య నియంత్రణకు చేపట్టాల్సిన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు సరిగా అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ భద్రతకు భరోసా కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి08:**
భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో గణపురం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గణపురం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచారు అరెస్ట్ అయినవారిలో మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పరుశురాంపల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెన్నవేణి రాజు తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలి

- బాసర నుండి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం
- వెయ్యి ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించాం-నియోజకవర్గానికి 92 కోట్ల నిధులు మంజూరు చేసాం
- భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి










**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలలో భూపాలపల్లి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీపై ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి జిల్లా అను రద్దు చేస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కానీ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం కానీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆయన స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి 92 కోట్లు నిధులు మంజూరు చేశామని మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న గత పాలకుని తీరు తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లు ఉందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తామని సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారని వారిని మోకాళ్ళ పైన కూర్చోబెట్టాలని సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3,4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. 1000 గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించామని సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్, మంత్రి కొండ సురేఖ, ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితే ప్రకాశ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ



**కొడకండ్ల, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చింతకింది మహేష్ కుమారుడు ఆకాష్ 04, ఇటీవల వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ జెడ్పిఎస్ఎస్ 2003 బ్యాచ్ మిత్రులు అందరూ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి మొత్తం 10,300 రూపాయలను విరాళాలను తక్షణమే సమకూర్చారు. ఈ మొత్తాన్ని ఆదివారం బాధిత చిన్నారి తల్లిదండ్రులైన చింతకింది మహేష్ దంపతులకు అందజేసి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ మాట్లాడుతూ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, చిన్న పిల్లలు గాయపడటం చాలా బాధాకరం అని, స్థానిక నాయకులు కూడా దీనిపై దృష్టి సారించాలని కోరారు. బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఎల్లప్పుడూ ఇలాంటి సామాజిక, మానవతా కార్యక్రమాల్లో ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు గుర్రం రమేష్, ప్రధాన కార్యదర్శి దేశగాని సంధ్యారాణి, గౌరవ అధ్యక్షుడు ఎస్.కె అక్బర్, ఉపాధ్యక్షురాలు నర్మెట మమతారాణి, లీగల్ అడ్వైజర్ పసునూరి అరుణ గోపాల్, ఈసీ మెంబర్ చిలుసాని రవి, గౌరవ సలహాదారులు మార్గం సౌజన్య, మేడుదుల అశోక్, సభ్యులు రాపోలు రాజేంద్రప్రసాద్, మసురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి త్రీ సమస్యలపై సిఐ,ఎస్ఐలకు వినతి



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 8 ః**
ఓసి త్రీ వల్ల ప్రజలకు ఏర్పడే ఇబ్బందులపై ఆదివారం గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్ఐ రేఖ అశోక్ లకు పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన పరుశురాం పల్లి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలవాలని అనుకున్నామని ఈ విషయం సిఐ,ఎస్ఐ దృష్టికి తీసుకెళ్దామని అనుకున్నామని కానీ స్టేషన్ కి వెళ్ళాక ఇక్కడే తమని ముందస్తు అరెస్టు చేశారని దీంతో వినతిపత్రాన్ని వారికి అందజేశామని సర్పంచ్ సాంబయ్య యాదవ్ తెలిపారు. ఆయన వెంట ఉడుత నాగరాజు చెన్నబోయిన రాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మోసపోవద్దు

**6 గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయండి**

**12 మంది కౌన్సిలర్లను గెలిపిస్తే కేసీఆర్ ను గెలిపించినట్లె**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్**





**వర్ధన్నపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)ః** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వర్ధన్నపేట పట్టణం అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే ఆరు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మొదటగా గజమాలతో కేటీఆర్ ను పార్టీ శ్రేణులు సత్కరించారు. అనంతరం మున్సిపాలిటీలో 12 వార్డులలో పోటీ చేస్తున్న కౌన్సిలర్లు కేటీఆర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, వర్ధన్నపేట అంటేనే పోరాటల గడ్డ, ఉద్యమాల అడ్డా.ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నామని పేర్కొన్నారు.హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తులం బంగారం ఇస్తాన్నన్నారు రాలె 4000 పెన్షన్ ఇస్తాన్నన్నారు రాలె బతుకమ్మ చీర రాలె రంజాన్ తోఫా రాలె సకాలంలో రైతులకు యూరియా రాలె డిసెంబర్ లో ఇవ్వవలసిన రైతు బందు పీబ్రవరి వచ్చిన రైతు బంధు రాలె మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామిలే.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్ అని ఆరోపించారు.11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చెప్పాలని ప్రజలను కోరారు.వర్ధన్నపేటలో గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల కాలంలో అతడి మట్టి కూడా పోయలేదని ఆరోపించారు. వర్ధన్నపేట కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ ను ఉప్పరపల్లి క్రాస్కు తీసుకెళ్లే ప్రయత్నం జరిగిందన్నారు. ప్రజలను మభ్యపెట్టి, ఓట్లను దండుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నాగరాజు నాటకాలు ఆడుతున్నాడని ఆరోపించారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సమీకృత మార్కెట్ బిల్లింగ్, బంజారా మినీ ఫంక్షన్ హాల్, పట్టణంలోని పలు కాలనీలో సిసి రోడ్లు, అంబేద్కర్ సెంటర్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు గత బిఆర్ఎస్ పాలలో జరిగాయని చేసిన అభివృద్ధిని, టబిఆర్ఎస్ పార్టీని చూసి ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.**కేటీఆర్ రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో గెలుపు పై ఆశలుః**వర్ధన్నపేట రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. భారీగా పార్టీ శ్రేణులు జన సమీకరణ చేయడంతో పాటు ప్రజల్లో పార్టీ బలం పెరిగిందని ఆలోచన కలగజేశారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తిరిగి బిఆర్ఎస్ లో చేరిన తర్వాత తొలిసారి వర్ధన్నపేటకు కేటీఆర్ రావడంతో పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం వచ్చినట్లు తెలుస్తోంది.వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో 12 వార్డులకు గాను మెజారిటీ వార్డులను గెలిచి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా కలిగినట్లు పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని రాబోయే రోజుల్లో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ శ్రేణులు ధీమాతో ఉన్నారు.

# కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**-ఆలయ పరిసర ప్రాంగణంలో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం**

**-కొడవటంచ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలో రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్ఠాపన పనులు, అలాగే రూ.74.15 కోట్లతో అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేసి ఆలయ ప్రాంగణంలో రావి మొక్క నాటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యాటక



అవకాశాలు పెరుగుతాయన్నారు. కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ పునర్ ప్రతిష్ఠాపన అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, సజావుగా చేపట్టాలి

**కలెక్టర్ సత్య శారదా దేవి**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి :** ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట రైతు వేదికలో కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ల కు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజెంట్లుగా గుర్తింపు కార్డులు జారీచేయాలన్నారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభించాలని అన్నారు. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగావిధులునిర్వర్తించాలనిఆదేశించారు. అదేవిధం గా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీపీఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ , ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం నూతన కార్యవర్గం ఎన్నిక



**ఖానాపూర్/ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం మంగళ వారి పేట గ్రామంలోని హనుమాన్ ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రేఖ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యవర్గంలో నూతన ఉపాధ్యక్షులుగా రాగం మల్లేష్, జలగం రమేష్, కార్యదర్శి బొచ్చు రాజన్న, కోశాధికారి బానోత్ వెంకన్న, సహాయ కార్యదర్శులు అంది వెంకటనారాయణ, వైరు సునీల్, కార్యనిర్వహణ అధికారి బూషబోయిన రవికుమార్, సలహాదారులు అబ్బాడి ఇంద్రారెడ్డి, వెన్నం జగన్ రెడ్డి, కోడం వెంకటరమణ, మక్కా లింగయ్య, గూగులోత్ సదన్, రాగం సారంగం, గౌరవ అధ్యక్షులు బానోత్ చంద్రు, చిన్నబోయిన లింగయ్య, పోసాని రాజన్న, కట్ల లింగయ్య, కమిటీ సభ్యులు ఎద్దు మల్లేష్, దబ్బేటసాయి, బానోతు రాజేంద్రప్రసాద్, మూడు వెంకన్న, పోసాని మురళి, పోసాని రాజు లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అన్ని కుల సంఘాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రూట్ మ్యాప్ బోర్డు ఏర్పాటు



**తరిగొప్పుల, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ శివారులో గల నాలుగు రోడ్ల వద్ద మాన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య, ఉపసర్పంచ్ సుమన్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి రూట్ మ్యాప్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కత్తుల కొమురయ్య మాట్లాడుతూ, గ్రామానికి వచ్చే ప్రయాణికులు, ప్రజలకు దారి గుర్తింపు సులభంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ రూట్ మ్యాప్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను గ్రామస్తుల సహకారంతో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలబాయ్ తండా సర్పంచ్ సభావాట్ అల్పతి, గ్రామస్తులు లాకావత్ సంపత్, రవి, తిరుపతి, సురు, సురేష్, వీరన్న, బుక్య నరసింహులు, లాకావత్ రాజు తదితరులు పాల్గొనగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయ డైరీలో 'పాత' పద్ధతులేనా

**ఒకే బిల్లు జమ.. ఇంకా పెండింగ్‌లోనే జనవరి బకాయిలు**

**నెక్కొండ, ఫిబ్రవరి 8: (ప్రజా జ్యోతి):** తెలంగాణ పాడి పరిశ్రమకు తలమానికంగా వెలుగొందిన విజయ డైరీలో వ్యవస్థీకృత లోపాలు పాడి రైతులకు శాపంగా మారుతున్నాయి. ఇటీవలే ఒక బిల్లు రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, జనవరి నెలకు సంబంధించిన పూర్తి బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనంపై స్పందించిన పాడి రైతులు డైరీ యాజమాన్యం తమ పనితీరును మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. డిజిటలైజేషన్‌లో వెనుకబాటుప్రైవేటు డైరీలు సాంకేతికతను అందిపుచ్చుకుని దూసుకుపోతుంటే, విజయ డైరీ మాత్రం ఇంకా పాతకాలపు పద్ధతులనే నమ్ముకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేటు సంస్థల్లో పాలు పోసిన వెంటనే రైతు మొబైల్‌కు లీటర్ల వివరాలు, ధర, నాణ్యత వంటి సమాచారం మెసేజ్ రూపంలో అందుతోంది. కానీ, విజయ డైరీలో అటువంటి పారదర్శకమైన 'ఆన్‌లైన్ డిస్పాచ్' వ్యవస్థ లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. పాలు పోసిన వెంటనే వివరాలు రైతు ఫోన్‌కు మెసేజ్ వచ్చేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలి. నిబంధనల ప్రకారం ప్రతి నెలా 5, 20 తేదీల్లో బకాయిలు జమ చేయాలి. కొత్త పశువుల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా తక్షణమే లోన్లు అందేలా చర్యలు తీసుకోవాలి. పెరుగుతున్న దాణా ధరలు, తగ్గిన ఆవుపాల ధరలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులతో సతమతమవుతున్న తాము విజయ డైరీ ఆధునీకరణ చెందితేనే మనుగడ సాగించగలమని రైతులు స్పష్టం చేస్తున్నారు. యాజమాన్యం స్పందించి డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేయని పాడ రైతులు కోరుతున్నారు.

## ఎన్నికల నిర్వహణ కేంద్రాలను కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**నర్సంపేట 8 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించిననర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ (=వఎవజ్ఞఅశీఅ) కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించి, పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా,పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండాముందస్తుచర్యలుతీసుకోవాలనిఆదేశించారు.అదేవిధంగా, సామగ్రి పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మ్యూనిసి8కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పెద్ద కోర్పోల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




**చెన్నారావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఒక పూర్వ విద్యార్థి గొప్ప మనసుతో ముందుకు వచ్చారు. విద్యాధికులు, సామాజిక సేవాభిలాషి సూరం జగన్ తన తండ్రి స్వర్గీయులు సూరం ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం, పాఠశాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులకు సైకిళ్లను బహుకరించారు.అలసట లేని చదువు కోసం.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కిలోమీటర్ల కొద్దీ నడిచి రావడం వల్ల అలసటకు గురవుతున్నారని, అది వారి చదువుపై ప్రభావం చూపుతోందని గమనించిన జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గ్రామంలో రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయన గతంలోనే సహకారం అందించారు.విద్య, ఆరోగ్యం, యువత అభివృద్ధికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్సై మహేందర్,సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి మమత రాజ మహేందర్,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**- పోలింగ్,కౌంటింగ్ సందర్భంగా మద్యం,కల్లు దుకాణాలు మూసి వేయాలి**

**- ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని,ఎన్నికలు ముగిసే వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ములుగు జిల్లా కేంద్రంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్ టి, ఎంసిసి బృందాలు,పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈనెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను,కల్లు దుకాణాలు మూసివేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈనెల 13న మద్యం,కల్లు దుకాణాలుమూసివేయాలని,కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రైడే అమలులో ఉంటుందని తెలిపారు.

## కోట గుళ్ళ లో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ప్రత్యేక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి08:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్ ఆదివారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్




**నర్సంపేట 8 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** నర్సంపేట రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నర్సంపేట మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల13వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలని సూచించారు.కౌంటింగ్ సూపర్వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లు తమకు అప్పగించిన విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగావిధులునిర్వర్తించాలనితెలిపారు.అదేవిధంగా,క ౌంటింగ్ కేంద్రాల్లో క్రమశిక్షణ,సమన్వయం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో లెక్కింపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రాంరెడ్డి,ఆర్డీఓ సుమ,మాస్టర్ ట్రైనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు లో రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్నర్ మీటింగ్ కు బారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ మండల శ్రేణులు



**రాయపర్తి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** తొర్రూరు పట్టణ కేంద్రానికి ఆదివారం సాయంత్రంతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సాయంత్రం 5:30, నిమిషాలకు కార్నర్ మీటింగ్కు వస్తున్నారనే సమాచారం మేరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ నాయకులువివిధ వాహనాల ద్వారా భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి తరలిని వెళ్లిన వారిలోనూతనంగా ఎనికైన ప్రజాపతినిధులుఅన్ని మండల,గ్రామ పార్టీ ముఖ్యనాయకులుగ్రామ పార్టీ ఇంచార్జిలుమాజీ సర్పంచ్లు ఁఎంపీటీసీలుగ్రామ పార్టీ అధ్యక్షులు ఁ కార్యదర్శిలు మండల నాయకులు తరలి వెళ్లారు.

# జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

**జనగామ ఎమ్మెల్యే : డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**




**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని, 28వ మున్సిపల్ వార్డులో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగులో బిజెపి ఎన్నికల కార్నర్ మీటింగ్

**- మీటింగ్ సక్సెస్ తో బిజెపి కొత్త ఉత్సాహం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ..ములుగు మున్సిపాలిటీలోని 20 వార్డులలో బిజెపి అభ్యర్థులు ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో ఉన్నారని,కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించి ములుగు మున్సిపాలిటీలో కాషాయ జెండాను ఎగుర వేయాలని కోరారు.ములుగు జిల్లాకు నిజమైన అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని తెలిపారు.సమ్మక్క- సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, కేంద్ర విశ్వవిద్యాలయం,రామప్ప దేవాలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందేలా, ములుగు జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడం వంటి అనేక కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రస్తావించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.2500 ఇప్పటికీ ఇవ్వలేదని,వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు కూడా అమలు చేయలేదని,మహిళలకు రూ. 65 వేలు ఇప్పటికే బాకీ పడిందని, హామీలు కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి,ఇసుక మాఫియా కోట్ల రూపాయల దోపిడీతో ప్రజలలో నమ్మకం కోల్పోయిందని,ఈ మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో డబ్బులు పంచి ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు డబ్బు తీసుకున్నా ఓటు మాత్రం బిజేపికే వేయాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ సైతం కాలం చెల్లిన పార్టీగా మారిందని,గత రెండు సంవత్సరాలుగా మాజీ సీఎం కేసిఆర్ ప్రజల్లోకి రాలేదని,కేవలం కుటుంబ అవినీతి పార్టీగా ముద్ర పడిందని విమర్శించారు.దేశం కోసం,ధర్మం కోసం, నిజమైన అభివృద్ధి కోసం, దేశ రక్షణ కోసం పనిచేసే పార్టీ బిజేపి మాత్రమేనని, ములుగు మున్సిపాలిటీలో స్మార్ట్ సిటీ తరహా అభివృద్ధి జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు ములుగు ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి, నిజాయితీ పాలన తీసుకు రావాలని,అందుకు బిజెపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు,మాజీ ఎంపీ ఆజ్మీరా సీతారాం నాయక్, జిల్లా ఇన్‌చార్జి కే.నరేష్, మున్సిపల్ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే,మాజీ మేయర్ టి. రాజేశ్వర్ రావు,కో- ఇంచార్జి లు సతీష్,రత్నం,భూక్య రాజు నాయక్,భూక్య జవహర్ లాల్,గుగులోత్ స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి,నగరపు రమేష్, కృష్ణాకర్ రావు,అల్లె శోభన్,ఏనుగు రవీందర్ రెడ్డి,మద్దినేని తేజరాజు, బర్తాపురం నరేష్,మండల లవన్ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, సుధాకర్ రెడ్డి,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ప్రారంబించిన ఈ ఓ



**పాలకుర్తి ఫిబ్రవరి 08/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈ నెల14 నుంచి18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు జరుగు తాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర బ్రహ్మోత్సవాలను విజయ వంతం చేయాలని ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న కోరారు. ఆదివారం దేవస్థానం ఆవరణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రచార రథా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని మహాశివరాత్రి జాతర ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం

**- 8 వార్డు అభ్యర్థి నల్లెల స్వాతి - భరత్ కుమార్**



**వెంకటాపూర్ ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన చిలువేరు సారమ్మ మృతి చెందగా మృతురాలికి భర్త ముగ్గురు కొడుకులు ఉన్నారు. మృతురాలు చిలువేరు సారమ్మ మృతిపట్ల నల్లెల కుమార్ వారసులు ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో 8వ వార్డులో పోటీ చేస్తున్న నల్లెల స్వాతి భరత్ కుమార్ లు ఎలక్షన్ ప్రచారంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సారమ్మ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెంది మృతురాలికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి మంత్రి సీతక్క అండదండలు ఉంటాయని ధైర్యాన్ని అందజేశారు.

# రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్

**నర్సంపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :**నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ నర్సంపేట అంటేనే పోరాటల గడ్డ ఉద్యమాల అడ్డా.ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నాం. హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తులం బంగారం ఇస్తాన్నన్నారు... రాలె 4000 పెన్షన్ ఇస్తాన్నన్నారు రాలె బతుకమ్మ చీర రాలె రంజాన్ తోఫా రాలె సకాలంలో రైతులకు యూరియా రాలె డిసెంబర్ లో ఇవ్వవలసిన రైతు బందు ఫిబ్రవరి వచ్చిన రైతు బంధు రాలె మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామిలే.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్ అని అన్నారు.11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.



# నల్లెల పేరుకోసం 8 వార్డులో నల్లెల స్వాతిని గెలిపించాలి

**- కుంజా సూర్య**

**- 8 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లెల స్వాతి - భరత్ కుమార్**



**ములుగు,ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** 8 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వాతి గెలుపు నల్లెలకు పేరుకు అంకితం అని రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి మంత్రి సీతక్క తనయుడు కుంజా సూర్య మాట్లాడుతూ..నల్లెల వారసులను 8 వార్డులో గెలిపించి మంత్రి సీతక్క అండదండలతో మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మోకుదెబ్బ రాష్ట్ర నాయకుడు అనంతుల రమేష్ గౌడ్ పరామర్శ

**చెన్నారావుపేట జనవరి 8 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాత ముగ్దంపురం గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సారంగం గౌడ్ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ గ్రామాన్ని సందర్శించి, సారంగం గౌడ్ పార్థివదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం వారి కుమారుడు తాళ్లపెల్లి జయప్రకాశ్ గౌడ్ సహా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోడిశాల మల్లయ్య గౌడ్, సర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్, గండు రవి, సొల్తీ సునిల్, అనిల్, మచ్చిక మల్లికార్జున్, గుర్రం కృష్ణమూర్తి, దొంతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాలను స్మార్ట్ సిటీగా మార్చేది బీజేపీతోనే

### బిజెపి ఎంపీ ఈటల రాజేందర్







**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం పరకాల పట్టణంలో పర్యటించారు. ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షుడు గాజు నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, పరకాలను నిజమైన స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దగలిగేది ఒక్క బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టీఆర్ఎస్ గత వైఫల్యాలు, కాంగ్రెస్ వర్తమాన పాలనలోని లోపాలను ఆయన ఎండగట్టారు. ఎల్ఐసీ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు జరిగిన భారీ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణమంతా కాషాయ జెండాలతో కళకళలాడింది. కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని, మార్పు కావాలంటే బీజేపీ అవసరమని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల ఇంచార్జ్ ,వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15వ, 21వ, 22వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వేణుగోపాల మూర్తి, ఒంటేరు చక్రి, వీరేష్ రావు గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని,మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు జనసేన మద్దతు

### 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రజినీ నవీన్‌కు జనసేన అండ



**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 17వ వార్డులో జనసేన అభ్యర్థిగా ఉన్న ఇనుగాల భారతి బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా, బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఇనుగాల సందీప్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే పరకాల పట్టణం సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. 17వ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జనసేన కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### శివరాత్రి విశిష్టత, త్రైత సిద్ధాంత

# భగవద్గీతలపై అవగాహన

### భగవద్గీత గ్రంథాలతో ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ భక్తులు







**పెద్దపల్లి ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలో ప్రచార రథముతో పర్యటించారు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాలను ఇంటింటికి పరిచయ కార్యక్రమం మహాశివరాత్రి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

**మహాశివరాత్రి ప్రాధాన్యతను ఈ విధంగా వివరించారు.**

ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, శివలింగం పైన ఉన్న మూడు విభూది రేఖలు జీవాత్మ, పరమాత్మలకు గుర్తు అని. ఆత్మను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని వివరించారు. మధ్యలో ఉండే విభూది రేఖకు ఎర్రని బొట్టున పెడతారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయము అన్నారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధగా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానమును తెలియజేయడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రమేష్ చారి, కుమారస్వామి, రామస్వామి, సంతోష్, రాహుల్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, ప్రియాంక, చంద్రమ్మ, సరిత, పద్మ, సుమలత, రాధిక, ఆశ్రిత, అద్వితీయ, ప్రచారంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

-ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలి -జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిందనీ జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ప్రశాంత, నిష్పక్షపాత ఎన్నికలే జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, ఎలక్షన్ సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలు మరియు కీలక ప్రాంతాలు సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఏడో వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకుడు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మీడియా ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గాన్ని పాలించిన నాయకులు దళితుల ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి పెద్దగా కృషి చేయలేదని విమర్శించారు. పంచాయతీ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో కొత్త గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, సర్పంచ్‌ల బిల్లుల చెల్లింపులు వంటి అంశాల్లో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచ్‌లకు ఉపశమనం కల్పించిందన్నారు.అలాగే, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన మరో నాయకుడు స్థానిక ప్రాంతానికి సంబంధం లేకుండా రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలను మారుస్తూ వస్తున్నారని, ప్రజలు ఆయన విధానాలను గమనించి తిరస్కరించారని తెలిపారు. ఇతర పార్టీలను విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు నిర్మాణాలు, కొనారెడ్డి చెరువు పునరుద్ధరణతో పాటు పట్టణంలో 150 ఇళ్ల నిర్మాణం వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధిని గుర్తించి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు అభ్యర్థి శ్రీలత, బ్లాక్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, వరంగల్ టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగపురి స్వప్న గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, శివరాత్రి వెంకట్ నర్స్, మరుపట్ల సాయికుమార్, నాగపురి మురళి గౌడ్, బొంత రంగనాథ్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి న్యాయ కళాశాల కోసం దీక్షలు



**వెంకటాపురం,ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** షెడ్యూల్ ఏరియాలో ఆదివాసుల భూ భాగమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడిఏ దురుగా ఆరు రోజుల నుండి దీక్షలు కొనసాగిస్తున్నామని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు.ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..చభద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జిఎస్పి 2000 సంవత్సరం నుండి పోరాటం చేస్తుంటే ఏ ఒక్క ఆదివాసి ఎమ్మెల్యే కూడా ఎందుకు మద్దతు పలుకడంలేదు,అసెంబ్లీలో ఎందుకు మాట్లాడటం లేదు,మీరు నిజమైన ఆదివాసి ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీలో మాట్లాడాలనిఆయనఘాటుగావిమర్శించారు.భూమిపై,నీటిపై,అడవిపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఐక్యరాజ్యసమితి చెబుతున్నప్పటికీ ఈ నీచమైన రాజకీయ పార్టీల వల్ల ఆదివాసి ఎమ్మెల్యేలు కుంటి పడిపోయారని ఆయన మండిపడ్డారు.ఏ రోజైనా అసెంబ్లీలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేకపోతున్నారు.ఆదివాసి అని చెప్పుకొని ఆదివాసి చట్టాలకే తూట్లు పెడుతున్నారా,మీ జాతిని కాపాడుకో లేనప్పుడు రాజీనామాలు చేయవలసిందేనని ఆయన మండిపడ్డారు.ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఒక ప్రత్యేకమైన కమిటీని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అనిల్,సురేష్ బాబు,మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా పరిశుభ్రత పనులు

మేడారం జాతర పరిసరాలు ముస్తాబు

పరిశుభ్రతలో డిపిఓ వెంకయ్య ప్రత్యేక చొరవ





**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా పరిసర ప్రాంతాలు పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉండేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. డిపిఓ వెంకయ్య ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు అద్భుతంగా, ముమ్మరంగా కొనసాగుతున్నాయి.జాతర పరిసరాల్లో ఎక్కడా దోమలు, ఈగలు, దుర్వాసన రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారీ చేయడం వంటి పనులను పరిశుభ్రత కార్మికులు నిరంతరంగా చేపడుతున్నారు. ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకల మార్గాలు, వసతి ప్రాంతాలు అన్నింటినీ శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న పరిశుభ్రత కార్మికుల సేవలను భక్తులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో జాతర జరగడం వల్ల భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం మరింత పెరిగిందని పలువురు తెలిపారు.ఈ సందర్భంగా డిపిఓ వెంకయ్య మాట్లాడుతూ "మేడారం జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే మా లక్ష్యం. దోమలు, ఈగలు, దుర్వాసన లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. పరిశుభ్రత కార్మికుల కృషితో జాతర పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతున్నాం. భక్తులు కూడా సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నాం" అని తెలిపారు. మేడారం జాతరలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ డిపిఓ వెంకయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చర్యలు అందరి మన్ననలు పొందుతున్నాయి.

# నేడు నీటి సరఫరా బంద్

- బల్దియా ప్రధాన కార్యాలయం ముందు లీకేజీ

- పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన పైపులైను కు లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు (సోమవారం) నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాసరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైప్ లైన్ కు లీకేజీ మరమత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నగర పరిధి లోని రంగంపేట,రాజీవ్ కాలనీ, పోతన నగర్,కాపువాడ, చెరబండ, రాజు నగర్,దుర్గాదేవీ కాలనీ,గాయత్రీ కాలనీ,విశాల్ మార్ట్,అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా,ప్రకృతి చికిత్సలయం,ద్వారక నగర్, మట్టెవాడ, కంటి ఆసుపత్రి, ఎన్ టి ఆర్ నగర్ ,ఆటో నగర్, ఎం జీ ఎం,హంటర్ రోడ్,కే ఎం సి,పోచమ్మ మైదాన్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియాకు సహకరించాలని ఇంచార్జి ఎస్ ఈ కోరారు.

# మూడో వార్డులో కారు జోరు

## కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్‌కు జర్నలిస్టుల మద్దతు





**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. పరకాల మూడో వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్ ఇంటింటి ప్రచారంతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. వార్డులో కారు గుర్తుకు పెరుగుతున్న ఆదరణతో ప్రచారంలో స్పష్టమైన జోరు కనిపిస్తోంది. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేయాలనే లక్ష్యంతో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకుసాగు తున్నారు. వ్యూహ-ప్రతివ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల కంటే ముందువరుసలో నిలుస్తూ ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మూడో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సృజన సుమంత్‌కు జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు ప్రక టించడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. అభ్యర్థి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళు ్తుండటంతో ప్రజల్లోసానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

# బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

## 7, 11వ వార్డుల్లో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారం





**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి):**
పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో పరకాల బీజేపీ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ 7వ, 11వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ద

పరకాల పట్టణంలోని ఏడో వార్డులో బీజేపీ అభ్యర్థి ఆర్పి జయంత్ లాల్‌ను, 11వ వార్డులో బీజేపీ అభ్యర్థి మార్త రాజ భద్రయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆదివారం పరకాల పట్టణంలోని విలీన గ్రామమైన సీతారాంపురం ఏడో వార్డుతో పాటు పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. అదేవిధంగా 11వ వార్డులో కూడా బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం, ఉచిత గ్యాస్, రైతుల కోసం పీఎం కిసాన్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీకి పరకాల ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. డాక్టర్ సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. “సార్ మీరు చెప్పిన వారికే ఓటు వేస్తాం” అంటూ పలువురు ఓటర్లు ధీమా వ్యక్తం చేశారు. సంతోష్ కుమార్ ప్రచారంతో పరకాలలో బీజేపీ అభ్యర్థుల ప్రచారం రోజురోజుకు మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# నిజాయితీని చాటుకున్న గంగిడి రాజేందర్ రెడ్డి

## దొరికిన బంగారాన్ని పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించిన రాజేందర్ రెడ్డి

**దామెర, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):**
ఎక్కడైనా ఓ రూపాయి దొరికితే కళ్లకద్దుకుని జేబులో వేసుకునే కలియుగపు రోజుల్లో... తనకు దొరికిన బంగారు బ్రాస్లెట్(30 గ్రాములు)ను పోగొట్టుకున్న వ్యక్తికి అందచేసిన ఓ నిజాయితీ పరుడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. అయితే హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రానికి చెందిన గంగిడి రాజేందర్ రెడ్డి తన వ్యక్తి గత అవసరాల రిత్యా శనివారం హనుమకొండ నగరానికి వెళ్లాడు. తన పని ముగించుకుని హనుమకొండ బాలసముద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రోడ్డు మీదుగా తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే రోడ్డు మధ్యలోనే పడి ఉన్న బంగారు బ్రాస్లెట్ ను తీశాడు. కాగా,



గంగిడి రాజేందర్ రెడ్డి తన నిజాయితీతో బంగారు బ్రాస్లెట్ పోగొటుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీశాడు. దీంతో హనుమకొండలోని గందం సరోత్తం అనే వ్యక్తిగా గుర్తించి, తనకు దొరికిన బంగారు బ్రాస్లెట్ ను సదరు వ్యక్తికి అందచేసి, తన నిజాయితీని నిరూపించుకున్నాడు. ఆ బంగారం విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుంది. దీంతో రాజేందర్ రెడ్డికి బ్రాస్లెట్ పోగొట్టుకున్న వ్యక్తి సంతోషం వ్యక్తం చేస్తూ. కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దామెర మండలంలోని పలువురు రాజేందర్ రెడ్డి నిజాయితీని అభినందించారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు



**శాయంపేట ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :**
భూపాలపల్లిలో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన,ప్రగతి బాట బహిరంగ సభకు మండలంలోని పత్తిపాక గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ సీఎం జిందాబాద్ అంటూ కార్యకర్తల నినాదాలతో గ్రామంలో మారుమోగాయి, సభకు తరలిన వెళ్లిన వారిలో జంగారెడ్డి, వెంకట్ రాజు రెడ్డి, రాజిరెడ్డి, హైదర్,రాజు, బిక్షపతి,నరేష్, ప్రకాష్, సురేందర్, స్వామి, పైడి తదితరులు ఉన్నారు.

## భాషబోయిన కనకమ్మ మరణం బాధాకరం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**
సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. ఆదివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాషబోయిన కనకమ్మ భౌతికకాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని, దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాషబోయిన కనుకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొంటున్నటువంటి దీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాషబోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజా పోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందనిగొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడుతుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి భౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు. లాటి చార్జీలను పోలీస్ స్టేషన్లో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న దీరురాలు భాషబోయిన కనకమ్మ నేటితరం మహిళలకు కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమన్నారు పేదరికం దిగువ కులం నిరక్షరాసత్య ఏది కూడా సామాజిక విప్లవోద్యమానికి అడ్డంకి కాదు అనడానికి కనకవ్వే నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి అందించిన ఎర్రజెండా నీడలోనే బిడ్డ కనకవ్వ కొనసాగడం కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో ఎన్కౌంటర్లో అమరుడు కావడం వారి త్యాగాలకు నిదర్శనము అన్నారు. అలాంటి కుటుంబం నుండి భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా నేడు కొనసాగడం వారి విప్లవ వారసత్వానికి నిదర్శనమని కనకవ్వ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి, జక్కు రాజు గౌడ్, ఉట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్, గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాష బోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాన్లు, బంధుమిత్రులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది

**కాంగ్రెస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం కాదు ప్రజా ప్రభుత్వం..**

**కాలేశ్వరం కమిషన్ కోసం కట్టారు. ఇండ్లు మాత్రం కట్టలేదు..**






**పరకాల ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి**

పరకాల పట్టణ కేంద్రంలోని కుంకుమేశ్వర ఆలయం సమీపంలో పరకాల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా రెవిన్యూ, గృహ నిర్మాణాల, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మీ గుండెల్లో ఉన్న ఇందిరమ్మ పార్టీ, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలలో నిరంతరం ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వం అన్నారు. మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు ప్రధాన పాత్రుడు, అపరమైన అనుభవం కలిగిన, పరకాలకు కావాల్సిన ప్రతీ పనికోసం నిస్వార్థనగా పని చేసే నాయకుడు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అని అన్నారు. ఒక్కరూపాయి కూడా లంచం లేకుండా ఇల్లు కట్టుకున్న అర్హులకు డబ్బులు నేరుగా వారి అకౌంట్లో జమ చేస్తున్నాం అని, త్వరలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాము, పంట పొలాలకు పట్టాలు చేస్తాం అన్నారు. పట్టుదలతో పరకాల ఎమ్మెల్యే ఇంటిగ్రెటెడ్ స్కూల్ నాతో శాంక్షన్ చేయించాడు. కెసిఆర్ హామీలన్నీ సొల్లు పురాణాలు, బిఆర్ఎస్ ఉద్యమకారులు చెప్పే సొల్లు పురాణం వింటే మీ మైండ్ బ్లాక్ అవుతుంది. వంద పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభం చేస్తాం అన్నారు. పరకాల పట్టణంలో ముస్లిం సోదరులకు షాదీఖానా భవన నిర్మాణం ఇవ్వడానికి హామీ ఇస్తున్నా అని అన్నారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, ఉచిత కరెంట్, సన్నబియ్యం, ఉచిత ప్రయాణం, రైతు రుణమాఫీ,వరి పంటకు బోనస్, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామన్నారు. కాలేశ్వరం కమిషన్ కోసం కట్టారు, రంగురంగుల కండువాలు వేసుకున్న నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని, ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ.. మీరు నమ్మి గెలిపించుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ మీ నమ్మకాన్ని ఓమ్ము చేయరు అని అన్నారు. పరకాలలో దళిత కాలనిలు మారాలంటే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితోనే సాధ్యం అని, కాంగ్రెస్ మున్సిపాలిటీ 22 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా నిలబడిన వ్యక్తులు మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి బినామీలు. పరకాలకు పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## విజ్ఞాన విహారయాత్రల వల్ల పరిశీలనశక్తి,అవగాహన పెంపొందుతుంది

**-ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి**

**-విజ్ఞాన విహార యాత్రలో గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు**

**ఎండపల్లి,ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**

విజ్ఞాన విహారయాత్రల వల్ల విద్యార్థులకు తరగతి గది అవతల ప్రత్యక్ష అభ్యాస అనుభవాన్ని అందిస్తాయి. శాస్త్రీయ,చారిత్రక, ప్రదేశాలను సందర్శించడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించి ఉత్సాహాన్నిఇస్తాయి. విద్యార్థులలో పరిశీలనా శక్తిని,అవగాహనను పెంచేందుకు దోహదపడతాయి అని గుల్లకోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు,విజ్ఞాన విహారయాత్రలో భాగంగా అది ఆదివారం రోజున ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ కోమటి చెరువు సరస్వతి మాత ఆలయం ,హిడెన్ కాసిల్ (మధ్యయుగ కోట లాంటి వాస్తు శిల్పం) ను సందర్శించి,సాగు తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన వివరములు,ఆటపాటలతో ఆహ్లాదకరమైన సాహసోసోపేతమైన క్రీడలకు సంబంధించిన హిడెన్ క్యాస్టీల్లో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారని తెలిపారు,

## వేములవాడ,పట్టణంలో ఏ.ఎస్. పి.ఆధ్వర్యంలో,పోలీస్,ఫ్లగ్,మార్చ్






**వేములవాడ, ఫిబ్రవరి, 8:ప్రజాజ్యోతిః**

వేములవాడపట్టణంలోఆదివారం,రోజున,ఏఎస్పి,ఆధ్వర్యంలో,150 మందిపోలీస్లతోఫ్లాగ్,మార్చ్నిర్వహించారు. ఈసందర్భంగాఏఎస్పీమాట్లాడూచు, 11వ తేదీ రోజున జరిగే మునిసిపల్ ఎన్నికల,సందర్భంగా, ప్రజల్లో, శాంతి, ధైర్యం కొరకు, 150మంది పోలీసులు తో ఫ్లాగ్ మార్చ్ చేశామని చెప్పారు. ప్రజలు స్వతంత్రముగా ఓటు హక్కు వినియోగించుకోవాలి,రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు, రాజ్యాంగం పట్ల నమ్మకం తో,ధైర్యంగా ఎలాంటి ప్రలో బలకులొంగకుండా, ఓటు వేయాలి, ప్రజలు అందరు, ప్రతి ఒకరు, రేపటి మీపిల్లల, భవిష్యత్తు, కొరకు, మంచి సమాజం నిర్మాణం కొరకు, స్వతంత్రముగా, నిర్భయంగా,రాజ్యాంగంమీకుఇచ్చినఓటుహక్కును,సద్వినియోగంచేసుకోవాలి,అనిఅన్నారు. ఈకార్యక్రమంలోపట్టణసి. ఐ,వీరప్రసాద్,ఎస్,ఐ,లు, రాంమోహన్,ఎల్లగౌడ్,ఏ. ఎస్,ఐ,లు,పోలీసులు,ఎలక్ట్రానిక్,మీడియా,ప్రింట్,మీడియామిత్రులు, ప్రజలు పలు గోన్నారు.

## గుండెపోటుతో బస్టాండ్ ఆవరణలో వృద్ధుడి మృతి

**కొడిమ్యాల, ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి):**గుండెపోటుతో కొడిమ్యాల బస్టాండ్ ఆవరణలో వృద్ధుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొడిమ్యాల మండలం సంద్రాలపల్లి గ్రామానికి చెందిన ఇత్నవేని చిన్న శంకరయ్య అనే వృద్ధుడు అస్వస్థతకు గురైన అతన్ని చికిత్స కోసం హాస్పిటల్కు తీసుకెళ్లే క్రమంలో కొడిమ్యాల బస్టాండ్ లో బస్సు కోసం చూస్తుండగా బస్టాండ్ ఆవరణలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే అంబులెన్స్ కు స్థానికులు సమాచారం అందించగా 108 సిబ్బంది వృద్ధుడిని పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనతో బస్టాండ్ పరిసరాల్లో విషాద వాతావరణం నెలకొంది.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ధర్మారం,ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతిన్యూస్):**



మండలంలోని పత్తిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పత్తిపాక గ్రామంలోని సర్పంచ్ మందాల శ్రావణి హరీష్,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆరుగురు లబ్ధిదారులకు 239000/- రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెం జలపతి రెడ్డి, కోయడ రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, ఏదుల్ల. అంజయ్య,జోగుల. లక్ష్మి కొమురయ్య,కర్నె .నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.